# రాజీవ్ విద్యా మిషన్

## రాష్ట్ర పథక సంచాలకుల వారి ఉత్తర్వులు

ప్రస్తుతం:: శ్రీమతి. వి. ఉషారాణి, ఐ.ఎ.ఎస్.

<u>ఉత్తర్వు సంఖ్య.ఎ3/1256/ఎస్.ఎస్.ఎ/ అకౌంట్స్/2012,</u> <u>తేదీ: 02.06.2012</u>

**విషయం**: ఆం.ప్ర - రాజీవ్ విద్యా మిషన్ (సర్వ శిక్షా అభియాన్) - ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు - పాఠశాలలకు ఇచ్చే గ్రాంట్లు మరియు వినియోగము పై మార్గనిర్దేశకాల సమాచారము గురించి.

*****

రాష్ట్రంలోని అందరు ప్రధానోపాధ్యాయులకు తెలియచేయునది ఏమనగా ఈ సంవత్సరం పాఠశాల గ్రాంటును, ఉపాధ్యాయుల గ్రాంటును, పాఠశాల మెయింటినెన్స్ గ్రాంటును పాఠశాల యాజమాన్య కమిటీల కు రాష్ట్ర పథక సంచాలకుల కార్యాలయం నుంచి నేరుగా జారీ చేస్తున్నాము. ఈ నిధులను కమిటీ సభ్యుల నిర్ణయాల ప్రకారం ఖర్చు చేయవలసి ఉంటుంది. ఇప్పటి వరకు పాఠశాల యాజమాన్య కమిటీల ఖాతాలను నుండి ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యా శాఖ అధికారి కలిసి డ్రా చేయవలిసి ఉండెను. అనవసర జాప్యం తగ్గించుటకు గాను ప్రస్తుతం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సీనియర్ టీచర్ ఒకరికి చెక్ డ్రాయింగ్ పవర్ ను ఇవ్వడం జరిగింది. దీని వలన పాఠశాల స్థాయి లోనే నిధులను డ్రా చేసే వీలుండడం వలన త్వరగా కార్యక్రమాలు పూర్తి చేయవచ్చును. ఈ నిధుల వినియోగంనకు అవసరమగు మార్గదర్శకాలను దీనికి జత చేయడమైనది.

పాఠశాలలు తెరిచిన వెంటనే పాఠశాలలకు సున్నం వేయించడం, అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు చేయించడం, టాయిలెట్స్ పరిశుభ్రత కోసం, త్రాగునీటి సరఫరా కోసం, విద్యుత్ మరమ్మత్తులు, బల్బుల కొనుగోలు కోసం ఇంకేదైనా అత్యవసర పనులకు ప్రాధాన్యత నిచ్చి వెంటనే అమలు చేయవలెను.

పై సూచనలను పాటించుటకు అవసరమగు ఉత్తర ప్రత్యుత్తరములను సంబంధిత బ్యాంక్ వారితో జరిపి పై లావాదేవీలను నిర్దేశించిన విధంగా జరుపగలరు. అందుకవసరమగు రాష్ట్ర పథక సంచాలకుల ఉత్తర్వులను కూడా జత పరిచాము. వాటిని మీ సంబంధిత బ్యాంక్ నకు అందించి పైన సూచించిన విధంగా లావాదేవీలను అమలు చేస్తూ , పై కార్యక్రమములను పూర్తి చేయగలరు.

**<u>పై మార్గనిర్దేశకాలను జతపరచడమైనది.</u>**

**(శ్రీమతి. వి. ఉషారాణి)**

**రాష్ట్ర పథక సంచాలకు లు**

**ఈ ఉత్తర్వులు**

సమస్త ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లాల ప్రాజెక్టు అధికారుల ద్వారా, మండల విద్యాశాఖాధికారులకు, అన్ని జిల్లాల ప్రాజెక్టు అధికారులకు తగు చర్య నిమిత్తం మండల రిసోర్స్ పర్సన్స్ ద్వారా పంపిణీ చేయుటకు, జిల్లా కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది.

**పాఠశాల గ్రాంటు వినియోగమునకు గూర్చిన మార్గనిర్దేశకాలు:**

1. ప్రతి ప్రాథమిక పాఠశాలకు రూ.5000/- ఇవ్వబడును.

2. ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.7000/- ఇవ్వబడును.

3. పరికరాలను కొనడానికి, గ్రంథాలయ పుస్తకాలను కొనడానికి, రోజు వారీ అవసరాలకు (సుద్దముక్కలు, పెన్నులు, పెంసిళ్ళకు, నోటు పుస్తకాలకు, డస్టర్ లకు, ఇతరాలకు) ఈ గ్రాంట్ల ను వినియోగించవచ్చును.

4. విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల లోని పరికరాల కోసం, పదార్థాల కోసం, కంప్యూటర్ విద్యకు కావలసిన అవసరాలను సమకూర్చుకోవడానికి ఈ గ్రాంట్ల ను వినియోగించవచ్చును.

5. అన్ని విషయాల్లో పాఠశాల యాజమాన్య కమటీ యొక్క అంగీకారాన్ని తీసుకుని ఈ గ్రాంట్లను వినియోగించుకోవలెను.

6. ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలలు ఒకే ఆవరణ లో ఉన్నా అవి వేరు వేరు పాఠశాలలుగానే పరిగణించి నిధులు విడుదల చేయబడును.

7. మరుగు దొడ్ల నిర్వహణ మరియు విద్యుత్ బిల్లుల చెల్లింపులకు కూడా వినియోగించుకోవచ్చును.

**మెయింటినెంస్ గ్రాంటు వినియోగమునకు గూర్చిన మార్గనిర్దేశకాలు:**

1. 3 తరగతి గదులున్న పాఠశాలలకు రూ.5000/- ఇవ్వబడును.

2. 3 తరగతి గదులకన్నా అదనపు గదులున్న పాఠశాలలకు రూ.10,000/- ఇవ్వబడును.

3. ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలలు ఒకే ఆవరణ లో ఉన్నా అవి వేరు వేరు పాఠశాలలుగానే పరిగణించాలి.

4. ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలల గదులకు మాత్రమే ఈ గ్రాంట్లను వినియోగించాలి.

5. విరాళాలు ఇచ్చే విధంగా సమాజం లోని సభ్యులను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలి.

6. సున్నం వేయడానికి, చిన్న చిన్న విద్యుత్ మరమ్మతులకు తలుపులు, కిటికీల మరమ్మతులకు, కుర్చీలు, బల్లలు మరమ్మతులకు, పాఠశాల పరిశుభ్రతకు, మరుగుదొడ్ల శుభ్రత కోసం ఈ గ్రాంట్ల ను వినియోగించవచ్చును.

7. అన్ని విషయాల్లో పాఠశాల యాజమాన్య కమటీ యొక్క అంగీకారాన్ని తీసుకుని ఈ గ్రాంట్లను వినియోగించుకోవలెను.

**ఉపాధ్యాయ గ్రాంటు వినియోగమునకు గూర్చిన మార్గనిర్దేశకాలు:**

1. ప్రతి ఉపాధ్యాయునికి రూ.500/- సంవత్సరమునకు ఇవ్వబడును.

2. బోధన, అభ్యాసన పరికరాలు తాయారు చేసి తరగతి గదిలో ఉపయోగించుటకు ఈ గ్రాం టు ను వినియోగించవచ్చును.

**(శ్రీమతి. వి. ఉషారాణి)**

**రాష్ట్ర పథక సంచాలకు లు**